Registered No. HSE/49. [Price : Rs. 0.75 Paise]

RIGHT TO INFORMATION

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

**No. 18] HYDERABAD, THURSDAY, SEPTEMBER 3, 2015.**

## ANDHRA PRADESH BILLS

### ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 3rd September, 2015.

L. A. BILL NO. 18 OF 2015.

A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH FARMERS' MANAGEMENT OF IRRIGATION SYSTEMS ACT, 1997.

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Sixty-sixth Year of the Republic of India, as follows:

**Short title and commencement.** 1. (1) This Act may be called the Andhra Pradesh Farmers' Management of Irrigation Systems (Amendment) Act, 2015.

(2) It shall be deemed to have come into force with effect from the 17th June, 2015.

*Amendment of section 34, Act No. 11 of 1997.*

2. In the Andhra Pradesh Farmers' Management of Irrigation Systems Act, 1997, for section 34, the following shall be substituted, namely,-

**"Transitional arrangements.** 34. The Government may, by notification, appoint an Officer or Officers or the outgoing President or Chairman of the Farmers' Organisations whose performance is adjudged as good as prescribed or a Managing Committee consisting of President, Vice President and four (4) members as appointed by the General Body of Farmers' Organisations by consensus, to exercise the powers and perform the functions of a Farmers' Organisation and the Managing Committee thereof till such time such Farmers' Organisation is duly constituted or re-constituted and such Managing Committee assumes office under the provision of this Act."

**Repeal of Ordinance 2 of 2015.**

3. The Andhra Pradesh Farmers' Management of Irrigation Systems (Amendment) Ordinance, 2015 is hereby repealed.

## STATEMENT OF OBJECTS AND REASONS

The Andhra Pradesh Farmers' Management of Irrigation Systems Act, 1997 is enacted for participation of farmers in management and water regulation of the irrigation system. Last elections were conducted in the year 2008.

In the meanwhile, basing on the report of the Commissioner,I &CAD, Government have issued orders vide G.O.Ms.No.20, I & CAD (CAD-I) Dept. dt.12.02.2013 for the transitional arrangements as detailed below to the farmers organizations with irrigation officers to perform the functions of farmers organizations till new managing committee assumes charge.

1. Deputy Executive Engineer of I & CAD Department – Water Users Association;
2. Executive Engineer of I & CAD Department - Distributory Committee;
3. Superintending Engineer of I& CAD Department – Project Committee.

Government contemplates to review the desires to review the Andhra Pradesh Farmers' Management of Irrigation Systems Act, 1997 since the desired results could not be achieved and poor performance during the last 8 years i.e. from 2004 to 2012.

In the meanwhile Government have decided to amend section 34 of the said Act suitably on the following lines:-

*" The Government may, by notification, appoint an Officer or Officers or the outgoing President or Chairman of the Farmers' Organisations whose performance is adjudged as good as prescribed or a Managing Committee consisting of President, Vice President and four (4) members as appointed by the General Body of Farmers' Organisations by consensus, to exercise the powers and perform the functions of a Farmers' Organisation and Managing Committee thereof till such time such Farmers' Organisation is duly constituted or re-constituted and such Managing Committee assumes office under the provision of this Act.".*

As the Legislature of the State is not then in session having been prorogued and it has been decided to give effect to the above decision immediately, the Andhra Pradesh Farmers' Management of Irrigation Systems (Amendment) Ordinance, 2015 (A.P. Ordinance 2 of 2015) was promulgated by the Governor on the 16th June, 2015.

The Bill seeks to replace the said Ordinance and to give effect to the decision.

DEVINENI UMAMAHESWARA RAO
Minister for Water Resources

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Farmer's Management of Irrigation Systems (Amendment) Bill, 2015, after it is passed by the Legislature of the State, may be submitted to the Governor for his assent under Article 200 of the Constitution of India.

DEVINENI UMAMAHESWARA RAO
Minister for Water Resources

**K. SATYANARAYANA RAO,**
Secretary to State Legislature (I/c).

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2015, సెప్టెంబర్ 3వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2015 లోని 18వ శాసనసభ బిల్లు

## ఆంధ్రప్రదేశ్ రైతుల నీటిపారుదల వ్యవస్థల యాజమాన్య చట్టము, 1997ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.

భారత ప్రజారాజ్యపు అరవై ఆరవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది :-

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1.(1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ రైతుల నీటి పారుదల వ్యవస్థల యాజమాన్య (సవరణ) చట్టము, 2015 అని పేర్కొన వచ్చును.

(2) ఇది, 2015 జూన్ 17వ తేదీ నుండి అమలులోనికి వచ్చినట్లు భావించవలెను.

34వ పరిచ్ఛేదము నకు సవరణ. 1997లోని 11వ చట్టము.

2. ఆంధ్రప్రదేశ్ రైతుల నీటిపారుదల వ్యవస్థల యాజమాన్య చట్టము, 1997లోని 34వ పరిచ్ఛేదమునకు బదులుగా ఈ క్రింది పరిచ్ఛేదమును ఉంచవలెను, అదేదనగా:-

"పరివర్తనకాలిక ఏర్పాట్లు.

34. ఈ చట్టపు నిబంధన క్రింద అట్టి రైతుల సంస్థ తగు రీతిగా ఏర్పాటు అగునంత వరకు లేక తిరిగి ఏర్పాటు అగునంత వరకు మరియు అట్టి మేనేజింగు కమిటీ, పదవిని స్వీకరించునంత వరకు రైతుల సంస్థ మరియు దాని మేనేజింగు కమిటీ యొక్క అధికారములను వినియోగించుటకు, కృత్యములను నిర్వర్తించుటకు, ప్రభుత్వము అధిసూచన ద్వారా అధికారిని లేక అధికారులను లేదా విహితపరచబడినట్లుగా నిర్వహణ తీరు బాగుగా ఉన్నదని నిర్ణయము చేయబడిన రైతుల సంస్థల నుండి నిష్క్రమించుచున్నట్టి అధ్యక్షుడు లేక ఛైర్మను రైతుల సంస్థల సర్వసభ్య సమావేశపు అంగీకారముతో, అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు మరియు నలుగురు (4) సభ్యులతో కూడిన ఒక మేనేజింగు కమిటీని ఏర్పాటుచేయవచ్చును.

2015లోని 2వ అధ్యాదేశము రద్దు.

3. ఆంధ్రప్రదేశ్ రైతుల నీటి పారుదల వ్యవస్థల యాజమాన్య (సవరణ) అధ్యాదేశము, 2015 ఇందుమూలముగా రద్దు చేయబడినది.

## ఉద్దేశాలు - కారణాలు

నీటి పారుదల వ్యవస్థలకు సంబంధించి యాజమాన్యం, నీటి క్రమబద్ధతలలో రైతులు భాగస్వామ్యం వహించు నిమిత్తం ఆంధ్రప్రదేశ్ రైతుల నీటి పారుదల వ్యవస్థల యాజమాన్య చట్టము, 1997ను చేయడం జరిగింది. గత ఎన్నికలను 2008 సంవత్సరములో నిర్వహించడం జరిగింది.

ఇటీవల కాలంలో నీటి పారుదల, ఆయకట్టు ప్రాంతాభివృద్ధి (ఐ&సిఏడి) శాఖ కమీషనరు నివేదిక ఆధారంగా, కొత్త యాజమాన్య కమిటీ పదవీ బాధ్యతలు చేపట్టేంత వరకు రైతుల సంస్థల యొక్క కృత్యములను నీటిపారుదల అధికారులతో నిర్వ ర్తించుటకై ఈ క్రింద వివరించిన విధంగా పరివర్తనకాలిక ఏర్పాట్ల నిమిత్తం రైతుల సంస్థలకు, ప్రభుత్వం ఉత్తర్వులను జారీచేసింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు 12-2-2013 తేదీ గల నీటి పారుదల ఆయకట్టు ప్రాంతాభివృద్ధి (సిఎడి-I) శాఖ జి.ఓ.ఎమ్.ఎస్.నెం.20లో జారీఅయ్యాయి.

| | | | |
|---|---|---|---|
| 1. | నీటి పారుదల, ఆయకట్టు ప్రాంతాభివృద్ధి (ఐ&సిఏడి) శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు. | - | నీటి వాడకందారుల సంఘం |
| 2. | నీటి పారుదల, ఆయకట్టు ప్రాంతాభివృద్ధి (ఐ&సిఏడి) శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు. | - | పంపిణీ కమిటీ |
| 3. | నీటిపారుదల, ఆయకట్టు ప్రాంతాభివృద్ధి (ఐ&సిఏడి) శాఖ సూపరింటెండెంటు ఇంజనీరు. | - | ప్రాజెక్టు కమిటీ |

గత 8 సంవత్సరాలలో అనగా 2004 నుండి 2012 సంవత్సరం వరకు ఆశించిన ఫలితాలను సాధించ లేకపోయినందున మరియు నిర్వహణ సామర్థ్యము చాలా తక్కువగా ఉన్నందున ఆంధ్రప్రదేశ్ రైతుల నీటి పారుదల వ్యవస్థల యాజమాన్య చట్టము, 1997ను సమీక్షించడానికి, ఆశయసిద్ధి కొరకు ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది.

ఇటీవల కాలంలో, ప్రభుత్వం ఈ క్రిందివిధంగా సదరు చట్టపు 34వ పరిచ్ఛేదమును సవరించాలని నిర్ణయించింది:-

"ఈ చట్టపు నిబంధన క్రింద అట్టి రైతుల సంస్థ తగు రీతిగా ఏర్పాటు అగునంత వరకు లేక తిరిగి ఏర్పాటు అగునంత వరకు మరియు అట్టి మేనేజింగు కమిటీ, పదవిని స్వీకరించునంతవరకు రైతుల సంస్థ మరియు దాని మేనేజింగు కమిటీ యొక్క అధికారములను వినియోగించుటకు, కృత్యములను నిర్వర్తించుటకు, ప్రభుత్వము అధిసూచన ద్వారా అధికారిని లేక అధికారులను లేదా విహితపరచబడినట్లుగా నిర్వహణ తీరు బాగుగా ఉన్నదని నిర్ణయము చేయబడిన రైతుల సంస్థల నుండి నిష్క్రమించుచున్నట్టి అధ్యక్షుడు లేక ఛైర్మనును రైతుల సంస్థల సర్వసభ్య సమావేశపు అంగీకారముతో, అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు మరియు నలుగురు (4) సభ్యులతో కూడిన ఒక మేనేజింగు కమిటీని ఏర్పాటుచేయవచ్చును."

రాష్ట్ర శాసనమండలి అధివేశనావసానమై అప్పట్లో అధివేశనంలో లేనందుననూ, పై నిర్ణయమును వెంటనే అమలుపరచాలని నిర్ణయించినందుననూ, గవర్నరు, 2015, జూన్ 16వ తేదీన ఆంధ్రప్రదేశ్ రైతుల నీటి పారుదల వ్యవస్థల యాజమాన్య (సవరణ) అధ్యాదేశము, 2015 (2015లోని 2వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము)ను జారీచేశారు.

ఈ బిల్లు, సదరు అధ్యాదేశము స్థానే ప్రవేశపెట్టుటకు మరియు పై నిర్ణయమును అమలుపరచుటకు ఉద్దేశించినది.

దేవినేని ఉమామహేశ్వర రావు
జలవనరుల శాఖ మంత్రి

**ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ రైతుల నీటి పారుదల వ్యవస్థల యాజమాన్య (సవరణ) బిల్లు, 2015ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట, భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

దేవినేని ఉమామహేశ్వర రావు
**జలవనరుల శాఖ మంత్రి**

**కె. సత్యనారాయణ రావు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి (ఇన్‌ఛార్జి).

***

Printed by the Commissioner of Printing, at A.P. Legislative Assembly Printing Press, Hyderabad.